SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం
## (తెలుగు మీడియం)
## పార్టు - ఎ & బి

**తరగతి: 6)** **(గరిష్ఠ మార్కులు: 80)** **(సమయం: 2.45 గం॥**

---

**మార్కులు: 60** **పార్టు - ఎ**

*సూచనలు:*

*1. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడినది.*

*2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.*

*3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.*

*4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.*

* * *


*సెక్షన్ - 1*

*సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.* *4×2=8*

1. పెనమకూరు గ్రామంలో ఎటువంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయి ?
2. ఆదిమానవులు ఉన్ని మరియు నూలు దుస్తులు ఎందుకు ధరించలేదు ? నీ ఆలోచన ఏమిటి ?
3. పంచాయితీ తీర్పులో న్యాయం జరగలేదని గిరిజనులు భావిస్తే, వారికి గల ప్రత్యామ్నాయాలు ఏమిటి ?
4. 1) రెండు ముఖ్యమైన రేఖాంశాలు ఏవి ?

   2) గ్రీనిచ్ రేఖాంశానికి గల మరొక పేరు ఏమిటి ?



Longitudes on the globe

## సెక్షన్ - 2

***సూచనలు:*** ***1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***

***2) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.*** ***5×4=20***

5. నవీన శిలాయుగ వ్యవసాయదారులు, పశుపోషకులకూ, ప్రస్తుత ఆధునికయుగ వ్యవసాయదారులు, పశుపోషకులకు మధ్య మూడు తేడాలు రాయండి.
6. తన గ్రామం నుంచి తన యజమాని అయిన గహపతితో పాటలీపుత్రం నుండి తన గృహపతితో ప్రయాణం చేసిన ఒక బానిస కథను ఊహించి రాయండి.
7. మాన చిత్రాల వల్ల ఉపయోగాలేమిటి ?
8. గణ అంటే ఏమిటి ? రాజులు పాలించిన రాజ్యాలకి, వీటికి తేడా లేమిటి ?
9. ఆదిమానవుల కాలం నాటి పెంపుడు జంతువులు, వ్యవసాయ ఉత్పత్తుల పట్టిక తయారుచేసి, వాటి గురించి వివరించండి.

## సెక్షన్ - 3

***సూచనలు:*** ***1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***

***2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.*** ***4×8=32***

***3) ప్రతి ప్రశ్నలో రెండు భాగాలున్నవి. ఏదో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.***

10. నాటి మహాజనపదాల కాలంలో గ్రామ నిర్వహణకు, నేటి గ్రామాల నిర్వహణకు మధ్య గల తేడాలను తెల్పండి.

***(లేదా)***

మైదాన ప్రాంతంలో ముఖ్యంగా కృష్ణాడెల్టా ప్రాంతంలో జన సాంద్రత ఎక్కువ. ఎందువలన ? మీ కారణాలు వివరించండి.

11. వివిధ ప్రాంతాలలోని గుహల గోడలపై, రాతి స్థావరాలపై ఆదిమానవులు జంతువులను, వారు వేటాడే సంఘటనలనూ చిత్రించారు. వారు కొన్ని రాళ్ళను పిండిచేసి, జంతువుల కొవ్వును కలిపి చిత్రాలు వేయటానికి అవసరమైన రంగులను తయారుచేసుకునేవారు. చిత్రించటానికి వెదురు కుంచెలు ఉపయోగించేవారు. బహుశా వారు ఇలా చిత్రించటానికి మతపరమైన ప్రాముఖ్యత ఉండి ఉండవచ్చు.


***పై పేరాను చదివి, వ్యాఖ్యానించండి.***

***(లేదా)***

చాలా గ్రామాలలో నైపుణ్యం గల వృత్తి పనివాళ్ళు ఉండేవారు. కమ్మర్లు వ్యవసాయానికి పనికివచ్చే పనిముట్ల (నాగటి కర్రులు, గొడ్డళ్ళు, బాణాలు మొదలైనవి) ను, వంటకు ఉపయోగపడే కుండలు, ధాన్యం నిలువ ఉంచే పాత్రలను కుమ్మరి, బండ్లు, నాగళ్ళు, ఇతర సామాగ్రిని వడ్రంగులు, దుస్తులను నేత పనివారు తయారుచేసేవారు. ఉత్పత్తులకు బదులుగా గృహపతులు వారికి ధాన్యం ఇచ్చి ఉండవచ్చు. ఈ ఉత్పత్తులు వ్యవసాయానికి అత్యవసరం. వాటిని సొంతంగా తయారుచేసుకోవటానికి గృహపతులకు నైపుణ్యం సమయం ఉండవు.

***పై పేరాను చదివి, వ్యాఖ్యానించండి.***

12. చిత్రాన్ని చూసి, క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.




***ప్రశ్నలు:***

1) రమణి తన స్కూలుకి ఏ దారిలో వెళుతుంది ?
2) సర్కిల్ నుండి థియేటర్ ఏ దిక్కులో ఉంది ?
3) పార్కు సర్కిల్‌కి ఏ దిక్కులో ఉంది ?
4) పార్కు నుండి స్కూలు ఏ దిక్కులో ఉంది ?

***(లేదా)***

పురావస్తు శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం 5వేల సం॥ల క్రితం ఆదిమానవులు ఈ ప్రాంతంలో పశుపోషణ చేసినట్లు తెలుస్తోంది. వారు కొన్ని ప్రత్యేక ప్రదేశాలలో పశువులను కంచె ద్వారా నిలువరించి అనంతరం వాటి పేడను ఎండబెట్టి దిబ్బలను ఏర్పాటు చేసారు. తరువాత ఈ దిబ్బలను పండుగ సందర్భాలలో కాల్చి బూడిద చేసేవారు. ఈ విధంగా ఆనాడు ఏర్పడిన బూడిద కుప్పలు ప్రస్తుతం మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం జిల్లాలలో బయటపడ్డాయి. ఈ బూడిద కుప్పలతో పాటు శిలాయుగానికి చెందిన రాతి గొడ్డలి, రాతి పారలు, కుండల అవశేషాలు మొదలైనవి కనుగొన్నారు. ఈ విధంగా ఆదిమానవులు పంటలు పండించడంతోపాటు స్థిర నివాసాల గ్రామ సముదాయాలను ఏర్పరుచుకోటానికి కొన్ని వేల సం॥లు పట్టింది.

పై పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు జవాబాలు రాయండి.


1) ఆదిమానవులు ఎన్ని సం॥ల క్రితం పశుపోషణ మొదలు పెట్టారు ?

2) పండుగ రోజులలో వీరు నిప్పును ఏవిధంగా తయారుచేసారు ?

3) ఏ జిల్లాలలో బూడిద కుప్పలు కనిపించాయి ?

4) పురావస్తు శాస్త్రజ్ఞులు ఈ బూడిదకుప్పలతోపాటు వేటిని కనుగొన్నారు ?

13. క్రింద ఇవ్వబడిన ఆంధ్రప్రదేశ్ పటం గమనించి, క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.




*ప్రశ్నలు:*

1) ఏ రెండు ముఖ్య నగరాల నుండి డెల్టాలు మొదలవుతాయి ?

2) కృష్ణానదిలో చేరే రెండు నదుల పేర్లు రాయండి ?

3) కృష్ణాపై గల రెండు ఆనకట్టలను తెలియజేయండి ?

4) గోదావరి నదిపై ముఖ్యమైన ఆనకట్ట ఏది ?

**(లేదా)**

మీకు ఇచ్చిన ప్రపంచ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

| | | |
|---|---|---|
| 1) పసిఫిక్ మహాసముద్రం | 2) భారతదేశం | 3) ఆఫ్రికా |
| 4) హిందూ మహాసముద్రం | 5) ఆస్ట్రేలియా | 6) యూరప్ |
| 7) ఆసియా | 8) ఆర్కిటిక్ మహాసముద్రం | |

* * * * *

SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

**తరగతి: 6)** **(మార్కులు: 20)**

**విద్యార్థిపేరు:.................................................. క్రమసంఖ్య:..................................**

| విద్యా ప్రమాణం | విషయావగాహన | పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | | | | | | | |
| కేటాయించిన మార్కులు | 32 | 8 | 12 | 8 | 16 | 4 | 80 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

*సూచన: 1) క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించి దానిని సూచించు అక్షరమును బ్రాకెట్లలో వ్రాయుము.*

*2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.* ***20×1=20***

14. కొలంబస్ అమెరికా దగ్గరలోని ఏ దీవి దగ్గర ఆగిపోయాడు ? ( )

A) కరేబియన్ B) ఫిలిప్పైన్స్ C) అండమాన్ D) జావా

15. ప్రకాశం బ్యారేజిని ఏ సంవత్సరంలో నిర్మించారు......... ( )

A) 1845 B) 1850 C) 1851 D) 1853

16. హమ్ఫ్రెడ్ ఆక్సిన్ దొరికిన గుహ ...... ( )

A) ఎద్దులావుల గుండు B) అజంతా C) రాక్ D) నందిపాడు

17. గ్రామ పెద్దకు అధికారం గ్రామంలో ఎవరి ద్వారా లభిస్తుంది. ( )

A) దేముడు B) పంచ్ C) మహిళలు D) పట్లా

18. ప్రస్తుత నగరాలైన పాట్నా మరియు గయ ఎక్కడ ఉండేవి ? ( )

A) మగధ B) కోసల C) హజ్జి D) మల్ల

19. మాన చిత్రాలలో ఉపయోగించే గుర్తులను ..... అని పిలుస్తారు ( )

A) ల్యాండ్‌మార్ B) కన్వెన్షనల్ గుర్తులు

C) చిత్రాలు D) దిక్కులు

20. కృష్ణాజిల్లాలో మాత్రమే పండే పంట ( )

A) గోధుమ B) కందులు

C) వరి D) మిరపకాయలు

21. 'జన' అనే పదం ......భాషకు చెందినది ( )

A) గ్రీకు B) పర్షియన్ C) ఉర్దూ D) సంస్కృతం

22. ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన తెగలు ( )

A) చెంచులు B) కొండరెడ్లు C) గోండ్లు, కోయలు D) ఇవన్నీ

23. కొద్దిపాటి పల్లం గల నేలలు ( )

A) మైదానాలు B) పీఠభూములు

C) కొండలు D) శిఖరాలు

24. 'కురు'కి గల మరొక పేరు ( )

A) పురు B) అవంతి C) కనిపిలి D) ఒరిస్సా

25. శేషాచలం కొండలు గల జిల్లా ........ ( )

A) Y.S.R. కడప B) కర్నూలు

C) అనంతపురం D) చిత్తూరు

26. మంచుతో కప్పబడి ఉండే ఖండం..... ( )

A) ఆర్కిటిక్ B) అంటార్కిటికా

C) యూరప్ D) ఆసియా

27. బీలం గుహలు గల జిల్లా ...... ( )

A) కర్నూలు B) ప్రకాశం C) నెల్లూరు D) గుంటూరు


28. గోండు సమాజానికి ప్రాతినిధ్యం వహించేది ..... ( )

A) పంచ్ B) పాట్లా C) తెగలు D) ఎవరూ కాదు

29. 180$^0$ల తూర్పు/పడమర రేఖాంశానికి మరొక పేరు ...... ( )

A) భూమధ్యరేఖ B) అంతర్జాతీయ దినరేఖ

C) గ్రీనిచ్ రేఖ D) భారత కాలమానం

30. 

సరియైన క్రమంలో అమర్చిన అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. ( )

A) A) పక్కా రోడ్డు B) మీటర్ గేజ్ C) కచ్చా రోడ్డు D) బ్రాడ్ గేజ్

B) A) బ్రాడ్ గేజ్ B) కచ్చా రోడ్డు C) పక్కా రోడ్డు D) మీటర్ గేజ్

C) A) బ్రాడ్ గేజ్ B) కచ్చా రోడ్డు C) మీటర్ గేజ్ D) పక్కా రోడ్డు

D) A) కచ్చా రోడ్డు B) పక్కా రోడ్డు C) బ్రాడ్ గేజ్ D) మీటర్ గేజ్

31. చిత్రంలో కనిపిస్తున్న పురావస్తు శాస్త్రజ్ఞుడు ఎవరు ? ( )



A) ఫ్యూరర్ హ్యామండ్

B) శరత్‌చంద్రరాయ్

C) ఎమ్.ఎన్. శ్రీనివాస్

D) పంచన్ మిత్ర

32. గిరిజన తెగలు కొలిచే దేవుడు ......... ( )

A) జంతువులు, వృక్షాలు B) దేముడు


C) ప్రకృతి శక్తులు D) తమని

33. స్వచ్ఛభారత్‌ను మన దేశంలో ప్రారంభించినది ( )

A) వెంకయ్యనాయుడు B) నారా చంద్రబాబు నాయుడు

C) కె.చంద్రశేఖర్ రావు D) నరేంద్రమోదీ

**SET - II**



* * * * *